V3 NEWS

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శనివారం
06-06-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 324 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

# దేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు

- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది
- అందుకే ఆ పార్టీ అక్కడ తమ ముఖ్యమంత్రిని మార్చాల్సి వచ్చింది
- మా ప్రభుత్వం దేశాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోంది
- అందుకే దేశ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచుతూ పదేపదే గెలిపిస్తున్నారు
- ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోంది
- మొదట, కోవిడ్ వల్ల భారీ సంక్షోభం ,ఆ తర్వాత పలుచోట్ల యుద్ధాలు చెలరేగాయి
- తీవ్రమైన ఇంధన సంక్షోభం యావత్ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసింది
- దేశం సమష్టి సంకల్పం దృఢంగా ఉన్నప్పుడే అది ఏ లక్ష్యాన్నైనా సాధించగలదన్న మోడీ



2

### ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను

# కలిసి రూపొందిద్దాం..

- భారత్‌కు పుతిన్ బిగ్ ఆఫర్
- రక్షణరంగంలో మా రెండు దేశాల మధ్య ఎలాంటి పరిమితులు ఉండవు
- భారత్-చైనా సంబంధాల్లో తమ జోక్యం ఉండబోదన్న పుతిన్

2



### కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- అల్పాదాయ, మధ్యతరగతి వర్గాలకు లక్ష ఇండ్లు నిర్మించబోతున్నాం
- ఆ స్థలాలల్లో మహిళలకు వాటా కల్పించి యజమానిని చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

3







# చర్చకు సిద్ధమా?

**బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్**

**భవిష్యత్‌లో ఒక్కరిని కూడా పాలమూరు గడ్డపై గెలవనివ్వమని శపథం**

**పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా బీఆర్ఎస్ నేతల పాపాలు తీరవు**

- ఆ పార్టీ చేసిన అన్యాయాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరువరు
- 20 ఏళ్ల క్రితం ఈ జిల్లాలో నాటిన మొక్క.. తెలంగాణ సీఎంగా వృక్షమై నిలబడ్డాడు
- ఐదేళ్లు ఎంపీగా ఉన్నా.. ఐదుసార్లు కూడా పాలమూరుకు కేసీఆర్ రాలేదు
- కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు రాజ్యాలు ఏలుతారట
- వృత్తి పనులు చేసుకునేవారు ఏళ్ల తరబడి అలాగే ఉండాలట
- వలసలు ఆగాలంటే పాలమూరు జిల్లా సస్యశ్యామలం కావాలి
- రెండు పడకగదుల ఇళ్లు కట్టిన చోటే బీఆర్ఎస్ నేతలు ఓట్లడగాలి
- ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే నేను ఓట్లడుగుతానన్న రేవంత్ రెడ్డి

2

బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు కాదు.. పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా వారి పాపాలు తీరవని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ చేసిన అన్యాయాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఎన్నటికీ మరువరని చెప్పారు. జిల్లాలోని ప్రాజెక్టులను సీఎం రేవంత్ గురు, శుక్రవారాల్లో సందర్శించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం జడ్చర్ల మండలం గంగాపూర్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

### పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి

# బాధ్యత

- సుస్థిరాభివృద్ధి, హరిత అభివృద్ధి లక్ష్యాలతో దేశం ముందుకు సాగుతోంది
- ప్రభుత్వం ఏ రకమైన షాక్ అబ్జార్బర్‌లను తొలగించలేదు
- రాహుల్ గాంధీ అసత్యపు వాదన నిరాధారమైనది
- భౌగోళిక రాజకీయ అనిశ్చితి ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ ఎందుకు నిలకడగా కొనసాగుతోంది
- గత దశాబ్ద కాలంలో మోడీ నాయకత్వంలో మరింత పటిష్టంగా దేశ ఆర్థిక వ్యవస్థ
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2



## హైడ్రా భారీ ఆపరేషన్

200 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్

2



## బినామీ లావాదేవీలు చేయడం చట్టవిరుద్ధం

- వాస్తవ యజమాని, బినామీదారు ఇద్దరిపై జైలు శిక్ష తప్పదు
- ఆస్తులను తిరిగి పొందేందుకు అసలు యజమానులు కోర్టులో దావాలు కూడా వేయలేరు
- బినామీ లావాదేవీల (నిషేధ) సవరణ చట్ట ఉల్లంఘనకు ఏడేళ్ల వరకు జైలు శిక్ష
- తెలంగాణ, ఏపీ అదనపు ఆదాయపు పన్ను కమిషనర్ వై.శ్రీకాంత్‌రెడ్డి
- బినామీ లావాదేవీలను అరికట్టడానికి చార్టర్డ్ అకౌంటెంట్లుగా పూర్తి సహకారం అందిస్తాం
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీఏ చంద్రశేఖర్ వేముల

2





### 2025-26 ఆర్థిక సంవత్సరానికి

## జీడీపీ వృద్ధి రేటు 7.7 శాతం

- ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం మరింత జోరుగా సాగి 7.8% గా నమోదు
- అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన మాన్యుఫాక్చరింగ్ రంగం
- ఎగుమతుల్లో సరికొత్త మైలురాళ్లను అధిగమించిన ఐటీ, బ్యాంకింగ్, టూరిజం వంటి సేవా రంగాలు

2





### ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కొత్త వైస్ చీఫ్‌గా

# అశుతోష్ దీక్షిత్

- కేంద్ర రక్షణ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ
- మిరాజ్ 2000, మిగ్-21 వంటి యుద్ధ విమానాలలో 3,300 గంటలకు పైగా ప్రయాణించిన దీక్షిత్

2



## గాదె ఇన్నయ్యకు బిగ్ రిలీఫ్

- రెండునెలల మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి కోర్టు
- బెయిల్ గడువు ముగిసిన తర్వాత లొంగిపోవాలని న్యాయమూర్తి ఆదేశం
- చంచల్‌గూడ జైలు నుండి బెయిల్‌పై విడుదలైన ఇన్నయ్య



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** జాతీయ దర్యాప్తు సంస్థ నమోదు చేసిన కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రతినిధి, హక్కుల నాయకుడు గాదె ఇన్నయ్యకు కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన 2 నెలల మధ్యంతర బెయిల్.. మిగతా2లో...

## కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్‌గా సింగరేణి

- విచారణ జరపాలని కిషన్ రెడ్డికి కేటీఆర్ లేఖ
- నిల్వల నుంచి రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేశారు
- వందల అక్రమాలు జరిగినా.. ఇంతవరకూ కేంద్రం ఎందుకు స్పందించలేదు
- సింగరేణి బొగ్గు అంటే తెలంగాణ ప్రజల ఆస్తి
- అలాంటి ఆస్తిని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం

2

